భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదుల్లో నమాజ్ చేశారు. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మతపెద్దలు ఖురాన్‌ను బోధించారు. అశ్వారావుపేటలో ముగ్గురు ముస్లిం సోదరులు జాతీయ భావం చాటుకున్నారు. జాతీయ జెండాలోని రంగుల దుస్తులు ధరించి నా భారత దేశం గొప్పది అనే నినాదంతో ఆకర్షించారు. ఇల్లెందులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కూడా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

– నమస్తే నెట్‌వర్క్

కరకగూడెం : మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అశ్వారావుపేట రూరల్ : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దమ్మపేటలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

చుంచుపల్లి : బక్రీద్ నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు

టేకులపల్లి : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఇల్లెందు : శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల

చంద్రుగొండ ఈద్గా వద్ద అభినందనలు తెలుపుకుంటున్న ముస్లింలు

అన్నపురెడ్డిపల్లి : నమాజ్ చేస్తున్న ముస్లింలు

పాల్వంచ : బందోబస్తు పరిశీలిస్తున్న ఓఎస్డీ

కొత్తగూడెం టౌన్ : మాట్లాడుతున్న యెర్రా కామేశ్

తిప్పనపల్లి ఈద్గా వద్ద..

రామయ్య సేవలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు

స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కర్ వేణుగోపాలరావు

భద్రాచలం, జూన్ 17: భద్రాచలం సీతా రామచంద్రస్వామివారిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్‌అండ్ పబ్లిక్ రిలేషన్స్) హార్కర వేణుగోపాలరావు, కర్ణాటక స్టేట్ ఎలక్షన్ కమిషనర్ డాక్టర్ బసవరాజు కుటుంబ సమేతంగా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలను సందర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు వారికి లక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం, స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. దేవస్థానం వేద పండితులు హనుమత్ శాస్త్రి, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, డీటీ మణిధర్, ఆర్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం, జూన్ 17: భద్రాద్రి రామయ్యను తెలంగాణ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్, ఏపీ ఇన్‌కమ్ ట్యాక్స్ మిథాలి మధుస్మిత సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారుగుళ్ల శ్రీనివాస్, సింధు, వమ్మోసి సందీప్, ప్రియాంక పాల్గొన్నారు.

పర్ణశాల రాములవారిని దర్శించుకున్న కర్ణాటక ఐఏఎస్

పర్ణశాల, జూన్ 17: పర్ణశాల సీతారాములవారిని కర్ణాటక ఐఏఎస్ బసవరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారి వెంట ఎస్సై గణేష్, తహసీల్దార్, ఆర్ఐ లక్ష్మయ్య, జైబాబు తదితరులు ఉన్నారు.

నేడు హుండీ ఆదాయం లెక్కింపు

కొత్తగూడెం టౌన్, జూన్ 17 : దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18వ తేదీన మంగళవారం ఉదయం 9గంటలకు హుండీ ఆదాయం లెక్కించనున్నట్లు ఆలయ ఈవో సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీలను లెక్కించడం జరుగుతుందని, సంబంధిత సిబ్బంది, అధికారులు హాజరుకావాలని కోరారు.

మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 17 : సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా 45 ఏళ్లు పైబడిన మహిళా ఉద్యోగులకు, అర్హులైన వారి కుటుంబ సభ్యుల కోసం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సీఎంవో డాక్టర్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు ఉంటుందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 18వ తేదీ లోపు ప్రధాన ఆస్పత్రిలోని 3వ నంబర్ వార్డులో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, జూన్ 17: స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థినులు ఈ నెల 17 నుంచి 23వ తేదీలోపు నిర్వహించే స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఒరిజినల్ సర్టిఫికెట్లు, మూడు జిరాక్సు సెట్లు, ఆధార్‌కార్డు, ఫొటోలు, టీజీయూజీసెట్ హాల్‌టికెట్ తీసుకొని రావాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలం, జూన్ 17: భద్రాచలం పట్టణంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉన్న రెండు సబ్‌స్టేషన్లలో అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా రెండు గంటల పాటు నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రగళ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి నీరు విడుదల

నీటిని విడుదల చేస్తున్న జడ్పీటీసీ తెల్లం సీతమ్మ

పర్ణశాల, జూన్ 17: దుమ్ముగూడెం మండల పరిధిలోని సూరారం దగ్గర ఉన్న ప్రగళ్లపల్లి లిఫ్టు ఇరిగేషన్ నుంచి జడ్పీటీసీ తెల్లం సీతమ్మ సోమవారం నీటిని విడుదల చేశారు. సమయానికి ప్రగళ్లపల్లి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీరు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సుమారు ఈ లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 300 ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు.

బీమా చెక్కు అందజేత

పినపాక, జూన్ 17: మండలంలోని ఉప్పాక గ్రామానికి చెందిన 108 పైలట్ సాయికుమార్ (30) గతేడాది మృతిచెందాడు. ఈఎంఆర్ఐ సంస్థ తరుపున బీమా సొమ్ము రూ.5లక్షల చెక్కును సోమవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా 108 ప్రోగ్రామింగ్ అధికారి భూమా నాగేందర్, ఈఎంఈ దుర్గాప్రసాద్, 108 సిబ్బంది అప్పిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

పినపాక, జూన్ 17: లారీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని గొట్టెల్ల గ్రామం వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఈ బయ్యారం హెడ్‌కానిస్టేబుల్ మల్సూర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆళ్లపల్లి మండలం కిచ్చెనపల్లి గ్రామానికి చెందిన వజ్జా వెంకయ్య (65) గొట్టెల్ల గ్రామంలో జరిగే బంధువు కర్మకాండకు వస్తూ రోడ్డు దాటుతుండగా వేగంగా వస్తున్న లారీ వెంకయ్యను ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ


పరామర్శిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

దుమ్ముగూడెం, జూన్ 17: అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని నడికుడి పంచాయతీ మాజీ సర్పంచ్ జగిడి లచ్చమ్మను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నే సత్యనారాయణమూర్తి పరామర్శించారు. సోమవారం ఆమె ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో ఉబ్బ నరసింహారావు కుమారుడు జ్ఞానేశ్వర్‌ను పరామర్శించారు. ఆయన వెంట దామెర్ల శ్రీనివాసరావు, పోడియం సుబ్బారావు, రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, తుష్టి రాజేశ్, జగిడి అర్జున్, సున్నం వెంకటేశ్వర్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జూలూరుపాడు, జూన్ 17: ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండల పరిధిలోని మాచినేనిపేట గ్రామసమీపంలో సోమవారం జరిగింది. గోపాతండాకు చెందిన భూక్యా కళ్యాణ్ పొలం వద్దకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. పడమటనర్సాపురం నుంచి మాచినేనిపేట వైపు వస్తున్న ఆటో ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో కళ్యాణ్ తీవ్రగాయాలు కావడంతో క్షతగాత్రుడిని 108లో కొత్తగూడెం తరలించారు.

వినియోగదారుల ఫోరంలో విజయం

పాల్వంచ, జూన్ 17: తాను కొనుగోలు చేసిన వస్తువు నాణ్యత లేదని, డబ్బులు వెచ్చించి కొన్నా కానీ కంపెనీ చెప్పిన విధంగా లేదని, దాన్ని రిటన్ చేస్తే సదరు కంపెనీ తీసుకోవడం లేదని ఆరోపిస్తూ పాల్వంచ ఒడ్డుగూడెంకు చెందిన సూర్యదేవర శివప్రసాద్ వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సదరు పరుపు కంపెనీపై ఫిర్యాదు చేశాడు. తాను పరుపు కొనుగోలు చేయగా అది ఆరునెలల్లోనే పాడైపోయిందని, దీంతో బాధితుడు తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరాడు. అతడి అర్జీని స్వీకరించిన ఫోరం పూర్వాపరాలు పరిశీలించి 45 రోజుల్లోగా బాధితుడికి నష్టపరిహారంగా రూ.10 వేలు చెల్లించాలని, కోర్టు ఖర్చుల కింద రూ.5 వేలను చెల్లించాలని కర్లాన్ కంపెనీకి ఆదేశించింది. కంపెనీ బాధితుడికి నష్టపరిహారం చెల్లించింది.

ఉద్యోగులు శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలి

ఇల్లెందు రూరల్, జూన్ 17: సింగరేణి ఉద్యోగులు తమ బ్యాంక్ అకౌంట్‌ను కార్పొరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ అకౌంట్‌ను కార్పొరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవడం ద్వారా ఉద్యోగులు కోటి పదిహేను లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పొందవచ్చన్నారు. శాలరీ అకౌంట్లుగా మార్చుకోని వారికి పథకం వర్తించదని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ములకలపల్లి, జూన్ 17: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని జడ్పీటీసీ సున్నం లలిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఎన్నికల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, టీచర్ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీని ప్రకటించాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రభుత్వశాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా మార్చాలన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీని వెంటనే చేయాలన్నారు.

నేటి నుంచి ఈపీ ఆపరేటర్ ఉద్యోగాలకు ఎంపిక పరీక్షలు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 17: సింగరేణిలో ఖాళీగా ఉన్న ఈపీ ఆపరేటర్ ట్రైనీ ఉద్యోగాలకు ఈ నెల 18 నుంచి 21వరకు ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు జీఎం(పర్సనల్) బీఆర్ దీక్షితులు తెలిపారు. కొత్తగూడెం రీజియన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ రుద్రంపూర్‌లో 18, 19 తేదీల్లో, ఆర్జీ1 ఏరియాలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్స్‌లో 18 నుంచి 20వ తేదీ వరకు, ఆర్జీ2, ఆర్జీ3, అడ్రియాలా ప్రాజెక్టుల వారికి రాణి రుద్రమదేవి స్టేడియంగ్రౌండ్స్ సెంటినరీ కాలనీలో 18 నుంచి 20 తేదీ వరకు, భూపాలపల్లి ఏరియాలో బీఆర్ అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో 18, 19 తేదీల్లో, శ్రీరాంపూర్ ఏరియాలో ప్రగతి స్టేడియం గ్రౌండ్స్‌లో 18 నుంచి 21 వరకు, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లోని వారికి ఎస్‌సీహెచ్ స్కూల్ గ్రౌండ్స్ మందమర్రిలో 18, 19 తేదీల్లో ఎంపిక పరీక్షలు ఉంటాయన్నారు. ఉత్తీర్ణులైన వారికి ఈ నెల 30 నాటికి మహిళా డిగ్రీ కాలేజీ రాత పరీక్ష ఉంటుందని చెప్పారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాకు రైతన్నలే దేవుళ్లు

ఇల్లెందు రూరల్, జూన్ 17 : మాకు రైతన్నలే దేవుళ్లని, ఎన్నో ఏళ్లుగా అన్నదాతలతో కలిసి మెలిసి వ్యాపారం నిర్వహించు కుంటున్నామని ఇల్లెందు ఫెర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాణ్యమైన సరుకును రైతులకు అందజేయడమే లక్ష్యంగా ప్రతీ ఫెర్టిలైజర్స్ షాపుల యాజమానులు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. కొంత మంది చిచ్చుపెట్టేలాగా మాటలను రెచ్చగొడుతూ ప్రచారం నిర్వహించడాన్ని రైతులు గమనించాలన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రామయ్యకు ముత్తంగి అలంకరణ

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, జూన్ 17: భద్రాచలం దివ్యక్షేత్రంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.

రామాలయంలో సుదర్శన హోమం

భద్రాచలం, జూన్ 17: భద్రాచలం సీతారామ చంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకొని యాగశాలలో సుదర్శన హోమం నిర్వహించారు. అర్చకులు ఉదయం యాగశాలకు సుదర్శన పెరుమాళ్లను తీసుకొని విశ్వక్సేన ఆరాధన, కర్మణ పుణ్యాహవాచన జరిపి, సుదర్శన జపం, సుదర్శన అష్టోత్తర శతనామార్చన, కంకణ ధారణ, సుదర్శన కలశ స్థాపన, సుదర్శన హవనం నిర్వహించారు. అనంతరం సుదర్శన పెరుమాళ్లకు ప్రసాదం నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

అశ్వారావుపేట, జూన్ 17: విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిస్కం ఏడీఈ బసవ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. విద్యుత్ పరమైన సమస్యలను ఫిర్యాదుల ఆధారంగా పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజావాణి ద్వారా విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం పలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట, వినాయకపురం, దమ్మపేట, గండుగులపల్లి ఏఈలు మహేశ్, సాయి కిరణ్, విజయ్, సంతోశ్, ఈఆర్‌వో జెఈవో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి, జూన్ 17: టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలో సెక్షన్ ఏఈ కార్యాలయం, ఈఆర్‌వో పరిధిలో ఈఆర్‌వో కార్యాలయం, సబ్ డివిజన్ పరిధిలో సబ్ డివిజన్ ఏడీఈ కార్యాలయం, డివిజన్ పరిధిలో డివిజన్ డీఈ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించారు. సర్కిల్ ఎస్ఈ కార్యాలయంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజావాణి జరిగింది. ఈ ప్రజావాణిలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ వినియోగదారులు ద్వారా 35 ఫిర్యాదులు స్వీకరించారు. 13 ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించారు. మిగిలిన ఫిర్యాదులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఈ భీకం సింగ్ తెలిపారు.

ప్రసవ వేదనతో రోజంతా తిరిగిన నిండు గర్భిణి
వంద కిలోమీటర్ల ఏజెన్సీకి ఆర్టీసీ బస్సులో పయనం

ఆసుపత్రికి వెళ్తే నెలలు నిండలేదన్నారు..

అదే రోజు రాత్రికి '108'లో పురుడుపోశారు

పండంటి బిడ్డకు కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న 108 వాహన సిబ్బంది

గుండాల, జూన్ 17: పురిటి నొప్పులతో పీహెచ్‌సీకి వెళ్తే.. నెలలు నిండనందున ఇక్కడ కష్టమన్నారు. జిల్లా కేంద్రానికి రిఫర్ చేశారు. అవస్థలు పడుతూ చేరుకున్నాక అక్కడి వైద్యులు అరకొరగా పరీక్షించారు. అంతా బాగానే ఉందని చెప్పారు. చేసేదేమీ లేక నొప్పులు భరిస్తూనే సుమారు వంద కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులో తిరిగి వెళ్లారు. కానీ రాత్రి అయ్యాక నొప్పులు మరింత ఎక్కువయ్యాయి. దీంతో మళ్లీ 108 వాహనంలో పీహెచ్‌సీకి బయలుదేరారు. కానీ మార్గమధ్యలోనే ఆ గర్భిణి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటన భద్రాద్రి జిల్లా గుండాల మండలంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. భద్రాద్రి జిల్లా గుండాల మండలం పడుగోనిగూడెం పంచాయితీ నాగారం గ్రామానికి చెందిన కల్తి నవ్య నిండు గర్భిణి. శనివారం రాత్రి నుంచి కొద్దిగా పురిటి నొప్పులు రావడంతో భర్త సురేశ్ ఆదివారం ఉదయమే 108 వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది వచ్చి గుండాల పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడ నవ్యను పరీక్షించిన పీహెచ్‌సీ వైద్యులు.. ఆమెకు ఇంకా నెలలు నిండలేదని, ఇక్కడ కాన్పు అయితే ఇబ్బంది అవుతుందని చెప్పారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. వెంటనే అదే 108 వాహనంలో కొత్తగూడెం మాతాశిశు కేంద్రానికి చేరుకున్నారు. అక్కడి వైద్యులు సరిగా పరీక్షలు నిర్వహించకుండానే గర్భిణికి అంతా బాగుందని చెప్పారు. దీంతో చేసేదేమీలేక అదే రోజు సాయంత్రం ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. అవస్థలు పడుతూనే సుమారు వంద కిలోమీటర్లు ప్రయాణించి మారుమూల ఏజెన్సీలో ఉన్న స్వగ్రామానికి చేరుకున్నారు. కానీ రాత్రి అయ్యాక పురుటి నొప్పులు మరింత ఎక్కువయ్యాయి. దీంతో ఆమె భర్త సురేశ్ మరోసారి 108 వాహనానికి ఫోన్ చేశాడు. మళ్లీ చేరుకున్న ఆ వాహన సిబ్బంది గర్భిణికి వాహనంలో ఎక్కించుకొని గుండాల పీహెచ్‌సీకి బయలుదేరారు. మార్గమధ్యకు వెళ్లేసరికే ఆమెకు పురుటి నొప్పులు మరింత ఎక్కువయ్యాయి. దీంతో 108 వాహన సిబ్బంది ఆ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు. ఈఎంటీ కృష్ణవేణి.. సదరు గర్భిణికి కాన్పు చేసింది. దీంతో ఆమె పండంటి పాపకు జన్మనిచ్చింది.

ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆటో అడ్డా వద్ద నిలుచున్న ఆటోడ్రైవర్ రోహిత్

టేకులపల్లి, జూన్ 17: తనకు న్యాయం చేయాలంటూ ఓ ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు యత్నించిన ఘటన మండల కేంద్రంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. టేకులపల్లి మండలం మొక్కంపాడు గ్రామానికి చెందిన గోస రోహిత్ ఇటీవల కొత్తగా ఓ ఆటోను తీసుకున్నాడు. టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ అడ్డాలో ఆ ఆటోను సీరియల్‌లో పెట్టాడు. రెండు రోజుల క్రితం ఆటో యూనియన్ సభ్యుల్లో ఒక్కరితో గొడవ పెట్టుకున్నాడు. దానిపై ఆదివారం ఉదయం 8:30 గంటలకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో రాత్రి 10:30 గంటల సమయంలో టేకులపల్లి నుంచి బోడు వెళ్లే రోడ్డులో మంగళ్ తండా సమీపాన గుర్తు తెలియని వ్యక్తులు రోహిత్‌పై దాడిచేశారు. దాంతో రోహిత్ మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం ఉదయం బోడు రోడ్డు సెంటర్ ఆటో అడ్డాకు చేరుకున్నాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. పోలీసులు తనకు న్యాయం చేయాలని, లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానని అడ్డా వద్ద నిలుచున్నాడు. పోలీసులు వచ్చి నచ్చచెప్పి అతడిని తీసుకెళ్లారు.

న్యాయవాది సోమిరెడ్డి మృతికి నివాళి

చుంచుపల్లి, జూన్ 17: జిల్లా కోర్టుల్లో గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ అనారోగ్యంతో మృతిచెందిన నిమ్మల సోమిరెడ్డి మృతి పట్ల బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపం తెలిపింది. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ సోమవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వామపక్ష రాజకీయాల్లో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారని, ఆ తర్వాత న్యాయవాదిగా స్థిరపడ్డారని అన్నారు. నివాళి అర్పించిన వారిలో తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, వీవీ సుధాకర్‌రావు, గాజుల రాంమూర్తి, పురుషోత్తరావు, బాబూరావు, ఎస్వీ రామారావు, సంగు ఉపేంద్ర, రమణారెడ్డి, రమేశ్, దుర్గారావు, అనుదీప్ ఉన్నారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మాతృవియోగం

మణుగూరు టౌన్, జూన్ 17: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మృతృ వియోగం కలిగింది. పాయం రాములమ్మ (85) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం తుది శ్వాస విడిచింది. విషయం తెలుసుకున్న ప్రముఖులు, రాజకీయ నాయకులు, జిల్లా, మండలాల నాయకులు పార్థీవదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఫోన్ ద్వారా ఎమ్మెల్యేను పరామర్శించారు. కాగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు నివాళి అర్పించారు.

బీఆర్ఎస్ నేతకు మాతృవియోగం

అశ్వారావుపేట, జూన్ 17 : పట్టణంలోని ప్రముఖ వైద్యుడు, బీఆర్ఎస్ నేత డా.భూక్యా ప్రసాదరావు తల్లి దుర్గమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. మండలంలోని గాండ్లగూడెంలో దుర్గమ్మ భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. ప్రసాదరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుర్గమ్మ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వగ్గెల పూజ, యూఎస్ ప్రకాశ్‌రావు, జూపల్లి రమణారావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, తాడేపల్లి రవి, సత్యవరపు సంపూర్ణ, నవీన్, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, హరి, శ్రీను ఉన్నారు.

బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ (పా) ఎస్‌వీకే శ్రీనివాస్

మణుగూరు టౌన్, జూన్ 17: వార్షిక లక్ష్యాల సాధన కోసం నెలల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగినప్పుడే లక్ష్యాలు సాధించగలమని డైరెక్టర్(ఆపరేషన్స్ అండ్ (పా) ఎస్‌వీకే శ్రీనివాస్ అన్నారు. సోమవారం మణుగూరు ఏరియాలో ఆయన తొలుత ఓసీ-2 ఓసీ-4 వ్యూ పాయింట్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశమై మాట్లాడారు. నిర్దేశిత 126.5 లక్షల టన్నుల టార్గెట్‌ను చేరుకునేందుకు అధికారులు, కార్మికులు సమష్టి కృషితో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, శ్యాంసుందర్, రాంబాబు, వీరభద్రుడు, సురేశ్, చిట్టా శ్రీనివాస్ ఇతర అధికారులు ఉన్నారు.